# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట




## అక్రమ వధశాలపై మున్సిపల్ అధికారుల దాడులు

### వ్యాపారి కరణ్‌కు లక్ష రూపాయల జరిమాన



**ప్రజాపక్షం/జనగామ:** అక్రమంగా నిర్వయిస్తున్న మాంసం వధశాలపై మున్సిపల్ అధికారులు ఆదివారం దాడులు నిర్వయించారు. కుర్మవాడలో ఓ వ్యాపారి ఏకంగా అక్కడే మేకలు, గొర్రెల్ని వధిస్తూ విక్రయించడాన్ని గుర్తించి దాడి చేసి పట్టుకున్నారు. మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. జనావాసాల మధ్య అక్రమంగా మేకలు,


వివరాలు 2లో


# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు

### పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ. 11000 కోట్లను వెంటనే మంజూరు చేయాలి

**ప్రజాపక్షం/హనుమకొండ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని, వివిధ కాలేజీలకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు ఫీజు రియంబర్స్మెంట్స్ రూ. 11,500 కోట్లను వెంటనే మంజూరు చేసి విద్యార్థులను కాలేజీ యాజమాన్యాన్ని ఆదుకోవాలని విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి ఏనుగుల రాకేష్ రెడ్డి,మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం హనుమకొండ లోని హరిత కాకతీయ హోటల్ లో పెండింగు పీజు రీఎంబర్స్ మెంట్ పై రౌండ్ టేండ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గండ్ర రమణారెడ్డి,ఏనుగుల రాకేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు దళిత బహుజనులకు చదువును దూరం చేసే దురాలోచన మానుకొని హైకోర్టుకు హామీ ఇచ్చినట్లు ఆగస్టు 15 లోపు నిధులు విడుదల చేయాలన్నారు.విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించనందున ప్రతి సంవత్సరం రెండు లక్షల మంది విద్యార్థులు మధ్యలోనే విద్యను వదిలివేయుచున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్ర బడ్జెట్ లో విద్యుత్ 15 శాతం కేటాయించడం ద్వారా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల మెస్ చార్జీలు సకాలానికి చెల్లించడానికి సాధ్యమవుతుందని సూచించారు. 20 లక్షల మంది విద్యార్థులు ఫీజు రియంబర్స్ ద్వారా విద్యను ఆర్జించుచున్నారని, ఇంటర్ మీడియట్, డిగ్రీ, బి.టెక్ చదువుతున్న వారికి ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం విడుదల చేయక స్వతహాగా ఫీజు చెల్లించే స్తోమత లేక దళితులు గిరిజనులు బహుజనులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సిపిఐ హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ విద్యారంగంపై పెట్టుబడులు పెట్టడం అనేది విద్యాభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకి పేదరిక నిర్మూలనకి పెట్టుబడిగా చూడాలి గాని వ్యాపారంగా చూడకూడదని తెలిపారు. 27 వేల పాఠశాలలను మూసివేయాలని ఆలోచించడం విద్యను పేదలకు దూరం చేయడమేనని, అలాంటి దురాలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేండ్ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మంద కుమార్ మాదిగ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఎలకంటి రాజేందర్, ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, కేయూ అసోసియేట్ ప్రొఫెసర్ తిరున హరి శేషు, డాక్టర్ సుధీర్ కుమార్ జన్ను జకరియా, సిపిఎం జిల్లా నాయకులు ఎం. చుక్కయ్య, ఆర్టీసీ నాయకులు సారంగపాణి, ప్రైవేట్ కాలేజీ యజమాన్యాల నుండి సత్యనారాయణ రెడ్డి, ఇంటర్ కాలేజస్ సెక్రటరీ వెంకట్ డిపిఎస్ స్కూల్స్ యజమాని డైరెక్టర్ ఫార్మసీ కాలేజీ అశోక్, పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, టిఆర్ఎస్ వి నాయకులు ఆరూరి రంజిత్ కుమార్, ప్రైవేట్ కాలేజెస్ ఆఫ్ సోషల్ సెక్రటరీ రవీంద్రనాథ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషా బోయిన సంతోష్, విద్యార్థి యూనియన్ సాయి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు వేణుగోపాల్ గౌడ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, గిరిజన సమాఖ్య హనుమకొండ జిల్లా కార్యదర్శి మాలోత్ శంకర్, జక్కుల రాజు యాదవ్ వివిధ సామాజిక సంఘాల జిల్లా నాయకులు, వాపక్ష విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మట్టెవాడలో పోలీసుల కార్డన్ సెర్చ్



### గుడుంబా స్వాధీనం, ఇసుక ట్రాక్టర్ సీజ్

**ప్రజాపక్షం/గూడూరు:** జిల్లా (ఎస్పి) శబరీష్ ఆదేశాల మేరకు గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మట్టెవాడ గ్రామంలో ఆదివారం విస్తృత స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. గూడూరు సీఐ విసయ్ కుమార్ ఎస్ఐ బి గిరిధర్ రెడ్డి కొత్తగూడ గంగారం ఎస్ఐల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తపిఖీల్లో అక్రమ కార్యకలాపాలపై పోలీసులు కఠన చర్యలు చేపట్టారు.తనిఖీల సందర్భంగా అక్రమంగా తయారు చేస్తున్న నిషేధిత గుడుంబాను స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు.ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను సీజ్ చేసి నిర్వహకులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు.ఈసందర్భంగా గ్రామస్థులు గుడుంబా గంజాయి తదితర మాదకద్రవ్యాల వల్ల కలిగే ఆరోగ్య సామాజిక దుష్పరిణామాలపై పోలీసులు అవగాహన కల్పించారు.వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు సంబంధించిన చెల్లుబాటు అయ్యే పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలందరూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకారించాలని గ్రామంలో ఐకమత్యంతో జీవిస్తూ యట్టాలను గౌరవించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో పోలీసులు సిబ్బంది పాల్గోన్నారు.

# పోలీసుల ప్రత్యేక డ్రైవ్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) నుండి వరంగల్ నగరానికి నేరుగా అనుసంధానమయ్యే ప్రధాన రహదారి కావడంతో ఈ మార్గంలో నిత్యం అధిక సంఖ్యలో వాహనాల రాకపోకలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ అంతరాయాలను తొలగించి, వాహనాల రాకపోకలను సులభతరం చేయాలనే ఉద్దేశంతో అదనపు డీసీపీ (ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్) రాయల ప్రభాకర్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. గత రెండు రోజులుగా వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ, కాజీపేట ట్రాఫిక్ సీఐ పిట్టల వెంకన్న ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, డీఆర్ఎఫ్ (డిఆర్ఎఫ్) సిబ్బందితో కలిసి వడ్డేపల్లి చర్చి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు రహదారికి ఇరువైపులా ట్రాఫిక్‌కు ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు.

అలాగే రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న షాపుల నేమ్‌బోర్డులు, సైన్‌బోర్డులను కూడా తొలగించి రహదారిని ట్రాఫిక్‌కు అనుకూలంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా కాజీపేట ట్రాఫిక్ పోలీసులు పట్టణ ప్రజలకు, ముఖ్యంగా షాపు యజమానులకు విజ్ఞప్తి చేస్తున్నది ఏమనగా, వడ్డేపల్లి చర్చి రహదారి రానున్న రోజుల్లో 100 అడుగుల వెడల్పుతో విస్తరించనున్న నేపథ్యంలో రహదారిపై ఎలాంటి నేమ్‌బోర్డులు, సైన్‌బోర్డులు లేదా ఇతర ఆక్రమణలు ఏర్పాటు చేయరాదన్నారు. సంబంధిత నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.



# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కల సాకారం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద ప్రజల సొంత ఇంటి కలను నిజం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు ఎండీ మసూద్ అన్నారు. మండల కేంద్రంలో పోచంపల్లి రేఖ పరుశరాములు దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, సీఎం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకిషన్ గౌడ్, బచ్చన్నపేట సర్పంచ్ నర్సింగరావు, సిద్దులగుట్ట చైర్మన్ వెంకట్ రెడ్డి, బాలరాజు, రాజయ్య, రమేష్, రజిత శ్రీనివాస్, జంపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి భూ సర్వే అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని నీర్మాల గ్రామంలో భూ భారతి భూ సర్వే అవగాహన సదస్సు సర్పంచ్ పల్లెర్ల సంధ్యారాణి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్ అశ్వక్ హమ్మద్, సర్వేయర్, జీపీవో, పంచాయితి కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న దావెర అనిల్ కుమార్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని పెద్ద తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దావెర అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నాగరాజు, నాయకులు సజ్జన్, పాండు కృష్ణ, రాజేందర్, సుధాకర్ రెడ్డి, ప్రదీప్, అఖిల్, నిఖిల్, ఉప సర్పంచ్ ప్రవీణ్, నరసింహా, అబ్దుల్లా, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల జలాల కోసం ఈనెల 15, 16న రైతాంగ నిరసనలు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను లిఫ్టింగ్ చేసి జనగామ ప్రాంతానికి సాగు, తాగునీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు జులై 15, 16వ తేదీలలో జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయితి కార్యాలయాల ఎదుట నిర్వహించే రైతాంగ నిరసనలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని ధర్మపురం గ్రామంలో నిరసన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో శ్రీను, శంకర్, నరసింహా, పాండు, రాములు, రంగమ్మ, రుక్కమ్మ, పిచ్చమ్మ, వరుణ్, పాల్గొన్నారు.

# లూపిన్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం




**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** “పరుగులు ఆరోగ్యం కోసం రక్తదానం ప్రాణాల కోసం” అనే నినాదంతో లూపిన్ వరంగల్ కమ్యూనిటీ తమ 15వ రన్ పూర్తి చేసుకున్న సందర్భంగా హనుమకొండలోని భారత రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది.ఈ కార్యక్రమానికి భారత రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈవి. శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “జెన్‌జెడ్ యువత ఫిట్‌నెస్‌తో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలని, పరుగులు ఆరోగ్యాన్ని పెంపొందిస్తే, రక్తదానం ప్రాణాలను కాపాడుతుందని, యువత స్వచ్ఛంద రక్తదానం, ఆరోగ్య అవగాహన, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలి” అని పిలుపునిచ్చారు.ఈ రక్తదాన శిబిరానికి యువత విశేషంగా స్పందించి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సమాజ సేవే లక్ష్యంగా పలువురు యువకులు ముందుకు వచ్చి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.కార్యక్రమం విజయవంతం కావడానికి విశేషంగా సహకరించిన కె. దీపక్ రెడ్డి, ఎం. రాజా విక్రమ్ రెడ్డిలకు లూపిన్ కమ్యూనిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.ఈ శిబిరాన్ని లూపిన్ కోర్ టీమ్ సభ్యులు శ్రీకర్ తాటికొండ, విష్‌పాత్ నమోజు, సిద్ధార్థ్ మాతూరి, గోపు సాత్విక్, వంశీ గౌడ్ బొల్లపెల్లి, శేషు ఎంజాల, విశ్వక్ నోముల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ నేహాల్, శృతి, హర్షిణి రెడ్డి, భారత రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరి నవరాత్రి మహోత్సవాలకు ఎమ్మెల్యే నాయినికి ఆహ్వానం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని భద్రకాళి అమ్మవారి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత,ఆలయ ప్రధాన అర్చకులు శేషు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.ఈ సందర్భంగా జులై 15 నుంచి 29 వరకు శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో వైభవంగా నిర్వహించనున్న శాకాంబరి నవరాత్రి మహోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్యేకు అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని అందించి ప్రత్యేకంగా ఆహ్వానించారు.మహోత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడారు. నవరాత్ర ఉత్సవాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున దర్శనం, తాగునీరు, పారిశుద్ధ్యం, క్యూలైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.శాకాంబరి నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ భద్రకాళి అమ్మవారి దర్శనం చేసుకుని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని వారు కోరారు.

# ఆదిరెడ్డికి అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానం



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పౌర సంబంధాల అధికారిగా (పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్) విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డికి ఈ నెల 25, 26 తేదీలలో పుదుచ్చేరిలో నిర్వహించనున్న నాలుగవ అంతర్జాతీయ మహిళా అవార్డుల ప్రధానోత్సవం సందర్భంగా జరిగే అంతర్జాతీయ సదస్సులో పాల్గొని అవార్డు స్వీకరించేందుకు ఆహ్వానం అందినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయి సదస్సులో కళాశాల అధ్యాపకుడు పాల్గొనడం కళాశాలతో పాటు కాకతీయ విశ్వవిద్యాలయానికి గర్వకారణమని అన్నారు. ఇటీవల అమెరికాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఉత్తమ పరిశోధనా పత్రం (బెస్ట్ పేపర్) అవార్డు అందుకున్న డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి విద్యా, పరిశోధన, జర్నలిజం, పౌర సంబంధాల రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్నారని కొనియాడారు. పుదుచ్చేరి అంతర్జాతీయ సదస్సులో పాల్గొని అవార్డు స్వీకరించనున్న సందర్భంగా ఆయనకు కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# బిటెక్ విద్యార్థినికి రూ. 1,17,461 అందజేత



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** వరంగల్ కిట్స్ కళాశాలలో బిటెక్ సెకండియర్ చదువుతున్న హన్మకొండకు చెందిన నిరుపేద విద్యార్థిని బొజ్జ ప్రణవి కళాశాల ఫీజు నిమిత్తం విద్యఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్ రూ. 1,17,461 ల చెక్కును అందించారు. ఈరోజు వడ్డేపల్లి, టిఎన్జీవోస్ కాలనీ ఫేజ్2 లోని విద్య ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మహేందర్ మాట్లాడుతూ గత రెండేళ్ళక్రితం తండ్రిని కోల్పోయిన విద్యార్థిని కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి హైదరాబాదుకు చెందిన స్ఫూర్తి ఫౌండేషన్ బాద్యులు శ్రీవ్యాల్ కు విషయాన్ని చేరవేయడంతో వారు వెంటనే స్పందించి ఫీజుకు అవసరమైన చెక్ ను పంపించారని, అట్టి చెక్ ఈరోజు విద్యార్థినికి అందజేశామని అన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాబోయే రెండు సంవత్సరాలకు సంబంధించిన కళాశాల ఫీజును కూడా స్ఫూర్తిఫౌండేషన్ విద్యార్థినికి అందజేయబోతున్నట్లు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ శ్రీవ్యాల్ కు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫౌడేషన్ గౌరవ సలహాదారులు గురిజాల తిరుపతి రెడ్డి, సభ్యులు కొక్కుల కృష్ణ,రాధికనరేందర్, బొజ్జ దేవేందర్, నర్మేట రఘురాములు, బిల్ల సరిత తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వధశాలపై మున్సిపల్ అధికారుల దాడులు

మొదటి పేజీ తరువాయి

గొర్రెల్ని అక్రమంగా వధించడాన్ని గుర్తించి వ్యాపారి కరణ్ లాలాకు లక్ష రూపాయల జరిమాన విధించారు. ఈ సంరద్భంగా మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జనావాసాల మధ్య మేకలు, గొర్రల్ని వధిస్తున్నారన్న సమాచారం మేరకు ఆదివారం ఉదయం మున్సిపల్ సిబ్బందితో దాడులు చేయడం జరిగిందన్నారు. అనుమతి, ఆరోగ్య పరీక్షలు లేకుండా నాలుగు మేకల్ని వధించినట్లుగా గుర్తించామని మొదటి హెచ్చరికగా లక్ష రూపాయల జరిమానా వధించడం జరిగిందన్నారు. మాంసం విక్రయదారులు ఎవరు కూడా అక్రమంగా వధశాల నిర్వయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. పశువైద్యాధికారి చేత వైద్య పరీక్షలు నిర్వయించిన తరువాత శ్లాటర్‌హౌస్ వద్దనే వధించాలన్నారు. ఎవరు నిబంధనలు అతిక్రమించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# స్పందన ఆశ్రమంలో రోటరీ క్లబ్ అన్నదానం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** సర్క్యూట్ హౌస్ సమీపంలోని స్పందన వికలాంగ విద్యార్థుల ఆశ్రమంలో హనుమకొండ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. రోటరీ క్లబ్ సభ్యులు రోటేరియన్ మండ వేణు కుమార్తె శశ్విక జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటేరియన్ మండ వేణు, పన్యాల రవీందర్ రెడ్డి, గంగౌజ నరేష్, అభిరామ్ రవీందర్ రెడ్డి, ఉమామహేశ్వర రెడ్డి, కోడెల సురేంద్ర రావు శ్రీహర్ష శృతి తదితరులు పాల్గొని తమ వంతు సహకారం అందించారు. ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి హనుమకొండ రోటరీ క్లబ్ అధ్యక్షుడు వి. రాజ్ రెడ్డి, కార్యదర్శి పి. సంజీవ రెడ్డి, కోశాధికారి బి. కుమార స్వామి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పర్యావరణ పరిరక్షణలో మేము సైతం

**ప్రజాపక్షం/నడికూడ:** సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాగ్ లు వద్దు.పర్యావరణ హిత పేపర్ బ్యాగ్ లు ముద్దు జూలై 12 జాతీయ పేపర్ బ్యాగ్ దినోత్సవం సందర్భంగా,ఆదివారం సెలవు దినం అయినప్పటికీ పర్యావరణ పరిరక్షణలో మేము సైతం అనే సందేశంతో హనుమకొండ జిల్లా నడికూడ మండలం ఎంపీయూపీఎస్ ముస్త్యాలపల్లి గ్రామ విద్యార్థులు తమ ఇళ్లలో ఉన్న పాత న్యూస్ పేపర్లతో పర్యావరణ హితమైన క్యారీ బ్యాగ్‌లను తయారుచేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని తగ్గించి,పేపర్ బ్యాగ్‌ల వినియోగాన్ని పెంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వ్యర్థంగా పడేసే పాత వార్తాపత్రికలను పునర్వినియోగం చేయడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు,వ్యర్థాల నిర్వహణకు కూడా తోడ్పడవచ్చని వారు తెలిపారు. ప్రకృతిని కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని,ప్లాస్టిక్‌కు బదులుగా పేపర్ లేదా క్లాత్ బ్యాగ్‌లను ఉపయోగించాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా ఎంపీయూపీఎస్ ముస్త్యాలపల్లి విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ పట్ల తమ బాధ్యతను చాటుతూ అందరికీ ఆదర్శంగా నిలిచారు.

# కెజివిబి పాఠశాలలో ఎంఎల్‌టి ఫస్ట్ ఇయర్ అడ్మిషన్‌లు ప్రారంభం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** మండలంలోని ఖిలాషాపురం గ్రామ శివారులో గల కేజీబీవీ పాఠశాలలో ఏంఎల్ టీ కోర్సు నందు 20 సీట్లు ఖాళీగా ఉన్నట్లు స్పెషల్ ఆఫీసర్ జి.హేమలత తెలిపారు. ఆసక్తి గల విద్యార్థి నిలు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉన్న వారు చేరెందుకు అవకాశం ఉందన్నారు. ఈ నెల 14వ తేదీ వరకు చివరి అవకాశం ఉందని ఆమె తెలిపారు. మిగతా వివరాల కొరకు 9666940586 నెంబర్ ను సంప్రదించాలని ఆమె కోరారు.

# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన నాగపూరి సరోజన ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం ఆమె చిత్రపటానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, దేవేందర్ రెడ్డి, యాదవరెడ్డి, ఎల్లస్వామి, మల్లేష్, శ్రావణి శివ, కైతోజు సోమన్న, పాల్గొన్నారు.

# కెజిబివిలో ఎంఎల్‌టి కోర్సుకు దరఖాస్తులు

ప్రజాపక్షం/ రఘునాథపల్లి : రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం కెజిబివిలో ఎంఎల్‌టి కోర్సు నందు 20 సీట్లు ఖాళీగా ఉన్నట్లు స్పెషల్ ఆఫీసర్ జి హేమలత తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన, ఆసక్తి గల విద్యార్థినీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 14వ తేదీ నాటికి చేరే అవకాశం ఉన్నందున ఫోన్ నెంబర్ 9666930586ను సంప్రదించాలని, నేరుగా పాఠశాలను కూడా సంప్రదించవచ్చునన్నారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మసూద్‌ను సన్మానించిన విద్యానాథ్



ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన ఎండీ మసూద్‌కు ఆదివారం ఘన సన్మానం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ ఆయనను కలిసి, శాలువా కప్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యానాథ్ మాట్లాడుతూ మసూద్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్, బాలరాజు, రమేష్, భాస్కర్, కరుణాకర్ రెడ్డి, నరేష్, రమేష్, హరికృష్ణ, కె హరికృష్ణ, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# కోలుకొండలో విజయవంతంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమం

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని కోలుకొండ గ్రామంలో ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. గ్రామ ప్రజల సహకారంతో ఇప్పటి వరకు 75శాతం ప్రక్రియ పూర్తయింది. మిగిలిన 25 శాతం ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారు. ఇప్పటికే వివరాలు నమోదు చేయించుకుని అర్హులైన ఓటర్లు ఎలాంటి ఆలస్యంచేస్తున్నారు. ప్రతి అర్హుని పేరు ఓటరు జాబితాలో ఉండేలా అందరు సహకరించి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరడం జరుగుతుంది. ప్రజల సహకారమే విజయానికి మూలమని పూర్తి స్థాయి ఓటరు జాబితా నిర్మాణానికి ప్రతి ఒక్కరు కావాలన్నారు.

# 15న హైదరాబాద్‌లో సిపిఎం మహాధర్నా

ప్రజాపక్షం/దేవరుప్పుల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఈనెల 15న హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగం మా హక్కు అనే నినాదంతో నిర్వహిస్తున్న మహాధర్నాలో యువత, నిరుద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నారాయణ, బిక్షపతి, కె బిక్షపతి, యాదగిరి, కృష్ణ, నరసమ్మ, మాలు, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలస్యమైన వర్షాలతో వ్యవసాయానికి ముప్పు

ప్రజాపక్షం/కాజీపేట: ఈఏడాది సూపర్ ఎల్‌నినో ప్రభావం తెలంగాణపై తీవ్రంగా పడే అవకాశాలు ఉనాన్నయన్న వాతావరణ నిపుణుల హెచ్చరికల నేపథ్యంలో హన్మకొండ జిల్లా కాజీపేట మండలంలో కరువు ఛాయలు కనిపిస్తున్నాయి.సాధారణంగా ఈసమయానికి వర్షపు నీటితో కళకళలాడాల్సిన చెరువులు,కుంటలు ఆశించిన స్థాయిలో నిండకపోవడంతో రైతుల ఆందోళన చెందుతున్నారు.ఇప్పడికే నైరుతి రుతుపవనాలు చురుగ్గా లేకపోవడంతో వర్షాలు ఆలస్యం కావడం,అక్కడక్కడా మాత్రమే చిరుజల్లులు కురవడంతో సాగు పనులు మందగించాయి.మండల పరిధిలోని మడికొండ,కడిపికొండ, బట్టుపల్లి, సోమిడి, దర్గాపేట,, తరలాపల్లి లోని పలు చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు గతంతో పోలిస్తే గణనీయంగా తగ్గిపోయాయి. భూగర్భ జల మట్టం కూడా ఆశించిన స్థాయిలో పెరగకపోవడంతో బోర్ల ఎండిపోతాయేమోనన్న భయం రైతులను వెంటాడుతోంది.వర్షాధార వ్యవసాయంపై ఆధారపడిన రైతులు విత్తనాలు సిద్ధం చేసుకున్నప్పటికీ వర్షాలు కురవకపోవడంతో విత్తనాలు వేయాలా..వద్దా..అనే సందిగ్ధంలో ఉన్నారు.వర్షాలు సంవృద్ధిగా కురిస్తే వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈచెరువులు ఆశించిన స్థాయిలో నీటిని సంతరించుకోలేదు, కాజీపేట మండలంలో వరి,పత్తి,మొక్కజొన్న,ప్రధాన పంటలు.గత 202526 ఖరీఫ్ సీజన్‌లో వరి6,500 ఎకరాలు,పత్తి 1,050 ఎకరాలు.మొక్కజొన్న 300 ఎకరాల్లో సాగు చేశారు. అయితే ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు పూర్తి స్థాయిలో విత్తనాలు వేయలేకపోయారు. ప్రస్తుతం మండలంలో పత్తి 580 ఎకరాల్లో.మొక్కజొన్న 180ఎకరాల్లో మాత్రమే విత్తనాలు వేశారు. వరి సాగు ఇంకా నారు మడుల దశలోనే ఉంది.బోర్లు,బావుల కింద నీటి వసతి ఉన్న రైతులు మాత్రమే ముందుగా నార్లు పోసి,నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. మిగిలిన రైతులు మాత్రం మంచి వర్షాలకోసం ఎదురు చూస్తున్నారు. అందుకే చెరువుల పూడికతీత,వర్షపు నీటి సంరక్షణ,సూక్ష్మ నీటిపారుదల పద్ధతులకు ప్రాధాన్యం ఇచ్చి ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు , నీటి వినియోగంలో పొదుపు చర్యలు చేపట్టడం అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

# తాడిచెర్ల కోల్ బ్లాక్ సింగరేణికి కేటాయించడం అభినందనీయం



ప్రజాపక్షం/మహాదేవపూర్: తాడిచెర్ల కోల్ బ్లాక్ సింగరేణికి కెటాయించడం అభినందనీయమని ఈ నెల 14న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి మంత్రి కిషన్ రెడ్డి తాడిచెర్ల పర్యటనకు వస్తుండడంతో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు రాంషెట్టి మనోజ్ పిలుపునిచ్చారు.ఆదివారం మండలకేంద్రంలో దేశ ప్రధాని మోదీ,కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,చందుపట్ల సునీల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా రాంషెట్టి మనోజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు,ముఖ్యంగా భూపాలపల్లి జిల్లా,మంథని నియోజకవర్గ ప్రజలకు లాభదాయకమని అన్నారు.సింగరేణి ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు.ఈ సందర్భంగా కోల్ బెల్టు సింగరేణికి కెటాయింపుకు కృషి చేసిన చందుపట్ల సునీల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఆకుల శ్రీధర్,మండల ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్,బొల్లం కిషన్,ఉపాధ్యక్షుడు ఆన్కారి రాజెందర్,సూరం మహేష్ రెడ్డి,ఓబిసి మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, కొక్కు రాకేష్ పోషన్న,చింటు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి బిజెపి సిద్ధాంతాలను తీసుకెళ్ళాలి



ప్రజాపక్షం/ములుగు: బిజెపి సిద్ధాంతాలను ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి తీసుకెళ్ళాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ములుగు మండల బిజెపి కార్యవర్గ సమావేశం ఆదివారం మండలాధ్యక్షుడు రాయంచ నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బలరాం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. బూత్ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన పలు హామీలు ఇంకా పూర్తిగా అమలు కాలేదని ఆయన విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు తదితర వర్గాల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల తరపున బిజెపి నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణాకర్‌రావు, సీనియర్ నాయకుడు దొంతిరెడ్డి రవిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు హేమాద్రి, ప్రధాన కార్యదర్శులు లకవత్ రాజ్‌కుమార్, కుక్కల పవన్ కళ్యాణ్, కార్యదర్శులు గుండెబోయిన శ్రీహరి గౌడ్, అశోక్, శ్రీరాముల రాజేందర్, మేకల రవి, గొంగళ్ల కట్టయ్య, అప్పని సురేష్, వంశీ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా జఫర్‌గఢ్ మండల క్లస్టర్ 5 ఇంచార్జిలు ఇల్లందుల శ్రీనివాస్, మండల యాదగిరి గౌడ్‌లు హిమ్మత్ నగర్, సూరారం, షాపల్లి గ్రామాల బూత్‌లను ఆదివారం సందర్శించారు. ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారాల నింపే ప్రక్రియను పరిశీలించి, ఓటు విలువపై అవగాహన కల్పించారు. నమోదు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని బీఎల్వోలు, బీఎల్ఏలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సుభాష్, ప్రభాకర్, మమత సోమన్న, బీఎల్వోలు శారద, సుల్తానా, పర్వీన్, బీఎల్ఏలు రాజు, ప్రభాకర్, తిరుపతి, వీరస్వామి, నాయకులు అశోక్, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ - బీఆర్ఎస్ మధ్య వాగ్వాదం

ప్రజాపక్షం/జనగామ టౌన్: జనగామలోని 23వ వార్డులో మురళీకృష్ణ స్వామి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేసిన సందర్భంగా ప్రోటోకాల్ వివాదం చెలరేగింది. ఎస్డీఎఫ్ నిధులతో నిర్మిస్తున్న కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లను ఆహ్వానించకపోవడంతో పాటు శిలాఫలకంలో ఎమ్మెల్యే పేరును చివరలో ఉంచారని బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు నిరసన వ్యక్తం చేశారు.

# కొమరం భీమ్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

ప్రజాపక్షం/గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో కొమరం భీమ్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ శంకుస్థాపన చేశారు. అనంతరం సర్పంచ్ సునీత కోమ్మాలునాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ చొరవతో గూడూరు గ్రామపంచాయతీ ప్రత్యేక చొరవ తీసుకోని గ్రామానికి చాలా నిధులు సీసీరోడ్లు ఇస్తున్నారని సర్పంచ్ సునీత కొమ్మాలునాయక్ ఎమ్మెల్యే మురళి నాయక్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సునీత కొమ్మాలునాయక్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి కాలనీలో నాణ్యమైన మౌలిక వసతుల కల్పనకు గ్రామపంచాయతీ ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందించాలనే లక్ష్యంతో ఈసీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి నాయకులు రసూల్ వెంకన్న చీరబోయిన కుమార్ సారంగపాణి రాజేష్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లు సహకరించాలి

## తహసీల్దార్ నాగభవాని పిలుపు

ప్రజాపక్షం/గూడూరు:ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేందుకు గూడూరు మండలంలోని అర్హులైన ఓటర్లందరు సహకారించాలని తహసీల్దార్ నాగభవాని కోరారు. ఇప్పటివరకు తమ ఓటరు వివరాలను సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) లకు సమర్పించని ఓటర్లు వెంటనే తమ గ్రామానికి చెందిన బీఎల్ఓ లేదా బీఎల్ఓ సూపర్వైజర్‌ను సంప్రదించి అవసరమైన వివరాలను అందించాలని సూచించారు.ఓటరు జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియలో ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావడం ఎంతో ముఖ్యమని తెలిపారు.ఈమేరకుఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రజాస్వామ్యహక్కు అని ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించయాలని తహసీల్దార్ నాగ భవాని కోరారు.

# భూపాలపల్లి నూతన ఏరియా సీఈఆర్ క్లబ్ కార్యదర్శిగా కాపు చంద్రశేఖర్ ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాపక్షం/భూపాలపల్లి: సింగరేణి భూపాలపల్లి ఏరియా యాజమాన్యం ఆధ్వర్యంలో సీఈఆర్ క్లబ్‌లో ఆదివారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భూపాలపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో క్లబ్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, రాబోయే కార్యక్రమాలు, క్లబ్ నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై సభ్యులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఈఆర్ క్లబ్ కార్యదర్శి, కమిటీ సభ్యుల ఎన్నికను నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ మా ట్లాడుతూ, క్లబ్ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సభ్యులందరి అభిప్రాయాలతో కార్యదర్శిని మరియు కమిటీ సభ్యులను ఎన్నుకోవాలని సూచించారు. కార్యదర్శి పదవికి కాపు చంద్రశేఖర్ తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించగా, మరెవరూ పోటీకి ముందుకు రాకపోవడంతో, సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆయనను సీఈఆర్ క్లబ్ సంయుక్త కార్యదర్శిగా కాపు చంద్రశేఖర్ ను ఎన్నుకున్నారు. అలాగే ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా యు.శ్రీనివాస్, మధిర కొమరయ్య, క్రీడల కెప్టెన్‌గా పాక శ్రీనివాస్, సాంస్కృతిక కెప్టెన్‌గా ఆదిచెర్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా జి.శ్రీనివాసరావు, ఆర్.శ్రీకాంత్, ఎం.డి.తాజుద్దీన్, టి.చిరంజీవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం ఏరియా పర్సనల్ మేనేజర్ అధికారికంగా క్లబ్ నూతన కమిటీ ఎన్నికను ప్రకటించారు. సీఈఆర్ క్లబ్ నూతన కమిటీ ఒక సంవత్సరం పాటు బాధ్యతలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం నూతన కార్యదర్శికి సభ్యులు అభినందనలు తెలియజేసి, క్లబ్ అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ విశ్రాంత్ కుమార్, సాయి కృష్ణ, వంశి, సందీప్, దీప పొద్దార్, క్లారికల్ స్టాఫ్, మల్లేపల్లి రవి, ప్రణయ్ సాగర్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్ గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి, మోట పలుకుల రమేష్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షులు, బేతెల్లి మధుకర్ రెడ్డి, వివిధ సంఘాల యూనియన్ నాయకులు, సి ఇ ఆర్ క్లబ్ సభ్యులు క్రీడాకారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు పైన దుష్ప్రచారం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

## మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

**ప్రజాపక్షం/ఖానాపురం :** కాళేశ్వరం ప్రాజెక్టు పైన దుష్ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్రిక విలేఖరుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పైన దుష్ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిది రౌడీ భాషా, బజారు భాషా మాట్లాడుతున్నారని, గోదావరి నదిలో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీని రైతులకు నీళ్లు ఇవ్వకుండా రైతుల కోసం నీళ్లు అడిగిన ప్రతిపక్ష నాయకుల పైన ఒక రౌడీ భాష ఒక బజారు భాషతో మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకుల రక్తాన్ని పంటలపై చల్లుతాను అనడం రిటైర్డ్ ఇంజనీర్లను మేధావులను అవమానిస్తూ రాక్షసానందం పొందుతున్న ముఖ్యమంత్రి భాషను తీవ్రంగా ఖండిస్తున్నారు. మన ప్రాంతంలో ముఖ్యంగా నియోజకవర్గంలో, కెసిఆర్ ప్రభుత్వంలో తను శాసనసభ్యుడిగా సాగునీటి ప్రాజెక్టులు అందుబాటులో తీసుకువచ్చానని, రామప్ప, రామప్ప రంగ య్య చెరువు, ప్రాజెక్టుల ఒక బటన్ నొక్కి తే వేలాది ఎకరాలకు సంపూర్ణంగా సాగునీరు అందే అవకాశం ఉన్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికీ కనీసం నారుమళ్లకే కూడా నీళ్లు ఇచ్చే పరిస్థితి లేదని విమర్శించారు. .ఎల్ నీనో ప్రభావం ఉందని ముందస్తుగా శాస్త్రవేత్తలు చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గానీ స్థానిక ఎమ్మెల్యే గాని రైతులకు నీళ్లు అందించే ఒక్క ముందస్తు చర్య కూడా చేపట్టలేదని, ఆనాడు పాకాల లో 13 ఫీట్లకు లోబడి నీళ్లు ఉన్నప్పుడే కేసీఆర్ ప్రభుత్వం నారుమలకు నీళ్లు ఇచ్చిందన్నారు. ప్రాజెక్టు ల నిర్వహణ పైన, ఉపయోగ ం పైన పూర్తిస్థా యి అవగాహన ఉంది కాబ ట్టే ఆరోజు రైతులకు నీళ్లు అందించామని, రైతులకు నీ ళ్లు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న కాంగ్రెస్ పా ర్టీ, స్థాని క ఎమ్మెల్యే మాధవరెడ్డి రైతులకు సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ మాజీ ఎంపీపీ ప్రకాశ్‌రావు, మాజీ జెడ్పిటిసి, మండల పార్టీ నాయకులు క్ల స్టర్ బాధ్యులు, సర్పంచులు, ఎంపిటిసి లు, మాజీ ఎం పిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# ఓటర్ పై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలి

**ప్రజాపక్షం/నర్సంపేట :** ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ఎన్నికల ప్రక్రియపై ప్రతి పౌరుడికి సరైన అవగాహన ఉండటం ఎంతో అవసరమని నర్సంపేట మున్సిపల్ చైర్పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్ అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటరు నమోదు వివరాల ధృవీకరణ అవసరమైన సవరణలు, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మని, ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయడంతో పాటు ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్ని మరింత పెంపొందించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన రాజ్యాంగబద్ధ హక్కు ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును పరిరక్షించుకోవడంతో పాటు ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకుడు కాట ప్రభాకర్, బిఎల్ఓ చింతల మౌనిక, కాట రాహుల్, కాట అఖిల్, ముద్రబోయిన రాజు, పొలాబోయిన ప్రణయ్ భాస్కర్, భూక్యా గణేష్, చీకటి శివమణి, కిసరి భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

# నల్లా తీశారు.. పూడ్చడం మరిచారు



**ప్రజాపక్షం/ చెన్నారావుపేట:** ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో నల్ల తీసి ఏండ్లు గడుస్తున్నా దాన్ని పూడ్చడం మరిచారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. చెన్నారావు పేట గ్రామ శివారు నెంబర్ వన్ కాలనీలో ప్రాథమిక పాఠశాల ఉంది. ఇదే పాఠశాలలో మాజీ సర్పంచ్ తన అవసరం నిమిత్తం నల్లను తీశారు. తిరిగి పూడ్చక పోడంతో త్రాగునీరు వృధాగా పోవడమే కాకుండ పాఠశాల ఆవరణంలో బురదగా ఏర్పడిందని కాలనీ వాసులు చెపున్నారు. సమస్య ఉందని పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు తమ బాధను వేదకుంటున్నారు. ఓడలో ఏర్పాటు చేసిన ట్యాంక్ లోతుగా ఉండడంతో విద్యార్థులకు ప్రమాదాల నిలయంగా ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల సుమారు ముప్పై మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. విద్యాశాఖ, గ్రామపంచాయతీ అధికారులకు పలుమార్లు చెప్పిన వింటున్నారు వదిలేస్తున్నారని కాలనీవాసులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు జరగరాని జరుగుతే ఎవరూ బాధ్యులని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పాఠశాల ఆవరణంలో లోతుగా ఉన్న వాటర్ ట్యాంక్ ని పూడ్చాలని లేనిపక్షంలో పాఠశాల ముందు ధర్నా చేస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు హెచ్చరిస్తున్నారు.

# ఆశ్రమంలో రోటరీ క్లబ్ అన్నదానం



**ప్రజాపక్షం/హనుమకొండ :** సర్క్యూట్ హౌస్ సమీపంలోని స్పందన వికలాంగ విద్యార్థుల ఆశ్రమంలో హనుమకొండ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. రోటరీ క్లబ్ సభ్యులు రోటేరియన్ శ్రీ మండ వేణు కుమార్తె చి.శశ్విక జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటేరియన్ మండ వేణు, పన్యాల రవీందర్ రెడ్డి, గంగోజు నరేష్, అభిరామ్ రవీందర్ రెడ్డి, ఉమామహేశ్వర రెడ్డి, కోడెల సురేంద్ర రావు శ్రీహర్ష శృతి తదితరులు పాల్గొని తమ వంతు సహకారం అందించారు. ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ హనుమకొండ రోటరీ క్లబ్ అధ్యక్షుడు వి. రాజ్ రెడ్డి, కార్యదర్శి పి. సంజీవ రెడ్డి, కోశాధికారి బి. కుమార స్వామి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# 'సర్' సెంటర్స్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/నర్సంపేట :** ఓటర్ ఎన్యూమరేషన్ ఫామ్స్ సెంటర్ ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 26వ వార్డు కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ అన్నారు. ఓటర్ ఎన్యూమరేషన్, ఫామ్స్ సెంటర్ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం దగ్గర ఏర్పాటు చేయడం జరిగిందని కౌన్సిలర్ శ్రీదేవి శ్రీనివాస్ తెలిపారు. 26వ వార్డు పరిధిలో ఉన్న 148, 149 బూతులోని ఓటర్ల ఫామ్స్ నింపడం జరుగుతుంది. బిఎల్ఓ లు వార్డు లోని ఓటర్స్ ఫామ్స్ ఇవ్వడం, ఫామ్ నింపడం, నింపినవి తీసుకోవడం ఆన్లైన్ చేయడం జరుగుతుంద న్నారు. ఫామ్స్ నింపించుకోవాల్సినటువంటి వారందరూ ఆ ప్రాంతాల దగ్గరికి వచ్చి ఫామ్స్ నిపించుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు అనురాధ, చైతన్య, శ్రీనివాస్, శివకోటి, సంగేపు శ్రీధర్, చెంచారావు, కళ్యాణ్ పాల్గొన్నారు.

# జప్తు చేసిన ద్విచక్ర వాహనాలు తీసుకెళ్ళాలి

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో వివిధ కేసుల నేపథ్యంలో జప్తు చేసి నిల్వ ఉంచిన ద్విచక్ర వాహనాల యజమానులు తమ వాహనాలను వెంటనే స్వాధీనం చేసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు కోరారు. వాహనాలకు సంబంధించిన ఆర్‌సి, బీమా, డ్రైవింగ్ లైసెన్స్ తదితర అవసరమైన పత్రాలను సమర్పించి వాహనాలను తీసుకెళ్ళవచ్చని తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం, పెండింగ్ చలాన్లు వంటి కేసులు ఉన్న వాహనదారులు ముందుగా వాటిని పరిష్కరించుకొని అనంతరం వాహనాలను స్వీకరించాలని సూచించారు. కాజీపేట, ఉమ్మడి వరంగల్ జిల్లా, హన్మకొండ(ట్రైసిటీస్) ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కోదూరి సుజాత విజ్ఞప్తి చేశారు.

# పాలకవర్గ పార్టీల నుంచి బిసిలంతా బయటకు రావాలి



**ప్రజాపక్షం/వరంగల్:** అన్ని పాలకవర్గ పార్టీల వలన మోసపోతూ విద్యకు ఉపాధి అవకాశాలకు దూరం అవుతున్న బీసీలు ఎస్సీ, ఎస్టీలు ఆ పార్టీలు విసురుతున్న ఉచితాల వలలో నుంచి బయటకు రావాలని కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ మండ సారంగపాణి అన్నారు. బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ మండల మహాసభ కేఎల్ మహేంద్ర నగర్ లో పరికిరాల రమేష్ అధ్యక్షతన జరిగిన మహాసభలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి లతో కలిసి పాల్గొన్నారు. బిసి హక్కుల సాధన సమితి జెండా ఆవిష్కరణ చింతకింది కుమారస్వామి చేశారు. అనంతరం గాన కోకిల ఎస్ జానకి మృతికి ,32 మంది అత్యాచారం వలన చనిపో యిన 17 ఏండ్ల మైనర్ అమ్మాయి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ వందల సంవత్సరాల నుండి అగ్రకుల రాజకీయాలకు బీసీలు బలవుతున్నారన్నారని, బీసీల చేత జెండాలు మోయి ంచి ఓట్లు వేయించుకొని బీసీలకు ఉచితాలనిస్తూ బీసీ లు కడుతున్న పన్నులను అగ్రకుల పాలకవర్గ పార్టీలు ఎంజాయ్ చేస్తున్నాయన్నారు. నిత్యవసర సరుకుల పైన మనం వినియోగించే ప్రతి వస్తువు పైన కడుతున్న పన్నులు ఈ సంవత్సరం మూడు లక్షల 4 వేల కోట్లు అన్నారు. ఇందులో బీసీల వాటా సుమారు 1,80,000 కోట్లకు ఉంటుందన్నారు ఈ డబ్బును వేసి సంక్షేమ అభివృద్ధి కోసం ఖర్చు పెట్టకుండా నాటకాలు ఆడు తున్నారు అన్నారు. ఈ కమిటీకి అధ్యక్షుడిగా పరికరాల రమేష్, జనరల్ సెక్రెటరీగా చెలకల రాజు, కార్య దర్శిగా కట్కోజు చంద్రశేఖర్, ఎండి షబానా, ట్రెజరీ గా ఎస్.కె కైరోనా, ఉపాధ్యక్షురాలుగా ఏనుగుల శైలజ, సహాయ కార్యదర్శిగా రేణుక, సభ్యులుగా సరిత, రాంబాయి, సర్వేషం, రమేష్, శ్రావణ్ లతో సహా 25 మందితో కమిటీ ఎన్నిక జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసమే గ్రామ కమిటీ

**ప్రజాపక్షం/నల్లబెల్లి :** కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసమే గ్రామ పార్టీ కమిటీలను నియమించి ,రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందేందుకు కృషి చేయ్యాలని వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిఎసిఎస్ డైరెక్టర్ వైనాల అశోక్ అన్నారు . ఆదివారం మండలంలోని బజ్జుతండలో కాంగ్రెస్ గ్రామ పార్టీ ఏర్పాటుతో పాటు యూత్ కాంగ్రెస్ కమిటిలను నర్సంపేట ఎంఎల్‌ఎ దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ఏర్పాటు చేయడం జరిగిందని అశోక్ తెలిపారు . ఈ సందర్భంగా వైనాల అశోక్‌తో పాటు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ పాల్గోని గ్రామ కమిటిని ఏర్పాటు చేశారు . కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులుగా కేలోతు రాజు ,ప్రదాన కార్యదర్శి అజ్మీర దస్రు ,కార్యదర్శి జరుపుల లక్ష్మణ్ ,కోశాధికారి బానోతు తిరుపతి ,వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోతు రాజ్‌కుమార్ ,యూత్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులుగా తేజవత్ సురేష్ ,ఉపాధ్యాక్షులు బాలాజీ ,ప్రదాన కార్యదర్శి సునీల్ లు నియమించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వద్దూరి రమేష్ ,పోగుల కుమారస్వామి ,సోములనాయక్ ,లకవత్ ధర్మ ,పోరిక బాలు ,వీరన్న ,దస్రు తదితరులు పాల్గోన్నారు .

# ఆకాశానికే అద్దంగా రైతు చూపు..

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లాలో ఒకప్పుడు ఈ సమయానికి పచ్చదనం పరచాల్సిన పొలాలు ఇప్పుడు ఎండిన నేలతో వెలవెలబోతున్నాయి. జూన్‌లో విత్తనాలు నేలను తాకి, జులైలో మొలకలతో కళకళలాడాల్సిన వ్యవసాయ క్షేత్రాలు ఈసారి వర్షాభావంతో బీడుగా మారాయి. ఆకాశంలో మేఘాలు కనిపించినా చినుకులు కురవకపోవడంతో రైతన్న చూపంతా వరణుడిపైనే నిలిచిపోయింది. సాధారణంగా తెలంగాణలో జూన్ నెలలో విత్తనాల విత్తకం ప్రారంభమై, జూలైలో మొలకలు బలపడతాయి. ఆగష్టు నాటికి వరి నాట్లు ఊపందుకుంటాయి. కానీ ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో వ్యవసాయ పనులు పూర్తిగా వెనుకబడ్డాయి. ఇప్పటికే విత్తనాలు, ఎరువుల కోసం చేసిన పెట్టుబడులు, తీసుకున్న అప్పులు రైతులపై మరింత భారం మోపుతున్నాయి. వర్షం లేకపోవడంతో భూగర్భ జలాలు తగ్గిపోతుండగా చెరువులు, కుంటలు కూడా నీరులేక వెలవెలబోతున్నాయి. పశువులకు మేత, తాగునీటి సమస్యలు కూడా తలెత్తే సూచనలు కనిపిస్తున్నాయి. వ్యవసాయంపై ఆధారపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మొత్తం వరుణుడి కరుణపైనే ఆధారపడిన పరిస్థితి ఏర్పడింది. రైతు చెమటతోనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలం చేకూరుతుంది. అలాంటి రైతు నేడు ఆకాశాన్ని చూసి ఆశలు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికైనా విస్తారంగా వర్షాలు కురిసి పంటలు గట్టెక్కాలని, రైతు ఇంటో మరల ఆనందం నిండాలని ప్రతి గ్రామం, ప్రతి రైతు కుటుంబం వరుణుడిని ప్రార్థిస్తుంది. కరువు ఆరు నెలలు కాలం ఒక్కరోజే అనే సామెత రైతన్నలు నమ్మకంతో విశ్వసిస్తున్నారు. ఒకే ఒక రాత్రికి రాత్రి చెరువులు, కుంటలు, వరుణ దేవుడు నింపుతాడని ఆశతో ఎదురుచూస్తున్నారు.

# నేడు జాతీయ నులిపురుగుల నివారణ

**ప్రజాపక్షం/వరంగల్:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో సోమవారం ఆల్బెండజోల్ మాత్ర వేసే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇన్‌చార్జ్ అధికారి ఐ. ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, యుక్తవయస్సులకు వయస్సుకు అనుగుణంగా ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. 12 సంవత్సరం ల పిల్లల కు సగం మాత్రను శూర్ణం చేసి నీటి తో కల్పి ఇస్తారని, 23 సంవత్సరం ల పిల్లల కు పూర్తి మాత్రను శూర్ణం చేసి నీటి తో కల్పి ఇస్తారని, 3 సంవత్సరంలు, ఆ పై వయస్సు గల పిల్లలకు పూర్తి అల్బండజోల్ మాత్రను నమిలి లేదా చప్పరించి మింగేలా ఇవ్వడం జరుగుతుందన్నారు. మొత్తం లక్షం 1,96,168 మంది పిల్లలకు గాను, 910 ప్రైవేట్, 908 అంగన్‌వాడీ కేంద్రాలలో ఈ కార్యక్రమం నిర్వహించాడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్ర వేయించేందుకు సహకరించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇన్‌చార్జ్ అధికారి ఐ. ప్ర కాష్ విజ్ఞప్తి చేశారు.

## ఎఫ్ఎంజిఇ వైద్య వృత్తికి అర్హత సాధించిన రాయికల్ యువతి




**ప్రజాపక్షం/రాయి-కల్ :** రాయికల్ పట్టణానికి చెందిన బత్తిని జలపతి గౌడ్,భారతిల కుమార్తె బత్తిని అమూల్య గౌడ్ అమెరికాలోని యూనివర్సిటీలో వైద్య విద్యను పూర్తి చేసి నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహించే ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామ్ ను తొలి ప్రయత్నంలోనే అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించి, భారతదేశంలో వైద్య వృత్తిని నిర్వహించేందుకు అర్హత పొందారు. తన మాతృ దేశమైన భారతదేశంలోనే ప్రజలకు వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఎఫ్ఎమ్ జీఈ (ఎఫ్ఎమ్జిఇ) పరీక్షకు హాజరై విజయాన్ని అందుకోవడం పై ప్రముఖ రచయిత వేముల ప్రభాకర్ గౌడ్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ అమూల్య గౌడ్ కు అభినందనలు తెలిపారు.

## వర్షాలు కురవాలని కప్పతల్లికి మొక్కులు



**ప్రజాపక్షం /పెగడపల్లి :** సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగుండాలని కోరుతూ మండలంలోని సుద్దపల్లి గ్రామంలో వినూత్న కార్యక్రమం చేపట్టారు. అయ్యవారిపల్లి హిందూ యువశక్తి యూత్ మరియు గ్రామ రైతుల ఉమ్మడి ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంల్లో సాంప్రదాయబద్ధంగా కప్పతల్లి ఊరేగింపు నిర్వహించారు. వానాకాలం సీజన్ ప్రారంభమైనా ఆశించిన స్థాయిలో వర్షాలు పడకపోవడంతో, గ్రామాల్లో పూర్వకాలం నుండి వస్తున్న సాంప్రదాయం ప్రకారం కప్పను ప్రత్యేకంగా అలంకరించి ఇళ్ల ముందు తిప్పుతూ వర్ష దేవుడిని ప్రార్థించారు.గ్రామంలోని వీధుల గుండా సాగిన ఈ ఊరేగింపులో మహిళలు కప్పతల్లికి మంగళహారతులు పట్టి, నీళ్లు జల్లుతూ మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండాలని, రైతాంగానికి సాగునీటి కష్టాలు తీరాలని ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు.ఈ వినూత్న కార్యక్రమంలో హిందూ యువశక్తి యూత్ సభ్యులు, స్థానిక రైతులు,గ్రామ పెద్దలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాయపడిన గీత కార్మికునికి పరామర్శ

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన మల్లేశం గౌడ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి గాయపడగా ఆదివారం అతన్ని జగిత్యాల మాజీ జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ ఆసుపత్రిలో పరామర్శించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## విద్యతోనే వికాసం...చదువే మన సంపద

**ప్రజాపక్షం/రాయపర్తి:** విద్యతోనే వికాసం ఉంటుందని, చదువే మన సంపద అనే విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించి తమ పిల్లలను పాఠశాలలకు పంపించాలని తెలంగాణ మాదిగ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మేడ స్వామి మాదిగ అన్నారు. ఆదివారం మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో తెలంగాణ మాదిగ ప్రజా సమితి ఆధ్వర్యంలో బడీ ఈడు పిల్లలను బడికి పంపండి అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రులకు తమ పిల్లలను బడికి పంపించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టిఎంపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడ స్వామి మాదిగ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని దమ్మన్నపేట గ్రామంలో నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. దళితుల జీవితాల్లో మార్పు రావాలంటే విద్యే ప్రధాన మార్గమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడులకు పంపించాలని సర్కార్ బడులలో సకల సౌకర్యాలు ఉంటాయని




అన్నారు. విద్య మనిషికి లభించే గొప్ప ఆయుధమని, దానితో జీవితాన్ని మార్చుకోవచ్చని, చదువు మనిషిని బానిసత్వం నుండి స్వేచ్ఛ వైపు నడిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుబ్బ అంజయ్య, వరంగల్ జిల్లా ఇన్‌చార్జి గోల్కొండ శ్రీనివాస్, వార్డు మెంబర్ ఎర్ర రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొడ్డు రమణ, చేరిపెల్లి భరత్, గజ్జెల్లి రంజిత్, బాబు, అంజి, నవీన్ కుమార్, దిలీప్, గణేష్, యాదగిరి, గజేలి నర్సయ్య, బొడ్డు కొమురయ్య, ఆనందం, పాల్గొన్నారు.

## గాన కోకిల ఎస్. జానకికి ఘన నివాళులు

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** స్రవంతి నృత్య కళానికేతన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో మెట్‌పల్లి బస్టాండ్ ఆవరణలో గాన కోకిల, ప్రముఖ నేపథ్య గాయని ఎస్. జానకికి ఘనంగా నివాళులర్పించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అందే మారుతి బాపూజీ, 20వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మాసుల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా అందే మారుతి బాపూజీ మాట్లాడుతూ, ఎస్. జానకి తన మధుర గానంతో మూడు తరాల సంగీతాభిమానులను అలరించిన గొప్ప గాయని అని కొనియాడారు. దాదాపు 50 వేల పాటలు ఆలపించి భారతీయ సినీ సంగీత రంగంలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆమె మరణం సంగీత ప్రపంచానికే కాకుండా దేశానికే తీరని లోటని పేర్కొన్నారు.దేశంలోని గాయకులు, కళాకారులు, కవులు, రచయితలు ఎస్. జానకిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఆమె మరణవార్తతో కళారంగం శోకసంద్రంలో మునిగిపోయిందన్నారు. ఎస్. జానకికి



మరో జన్మ ఉంటే మళ్లీ భారతదేశంలోనే జన్మించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆమెకు భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రదానం చేసి గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గజం రవి, మాధవరెడ్డి, ప్రముఖ న్యాయవాది మన్నె గంగాధర్, వేణు, పలువురు కళాకారులు పాల్గొని ఎస్. జానకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనో ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

## ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలోని 11, 12 వార్డుల్లో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో పర్యటించి సవరణ ప్రక్రియను పరిశీలిస్తూ అధికారులు, బీఎల్ఓలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూసుకోవాలని,అవసరమైన మార్పులు, చేర్పులు, సవరణలు నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించు



కోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు,బీఎల్ఓలు, వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురువాలని కప్పతోలు ఆటలు

**ప్రజాపక్షం/రాయికల్ :** శివాజీ రైతు గోనె కాపు రెడ్డి సంఘం రాయికల్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున మాస శివరాత్రి సందర్భంగా సకాలంలో మంచి వర్షాలు కురవాలని మంచి పంటలు పండాలని రైతులందరూ లాభపడాలని కోరుతూ ప్రాచీన సాంప్రదాయ ఆట అయినటువంటి కప్పతోలు ఆటను ఆడినారు.ఈ సందర్భంగా కప్పను కట్ట పైన ఉంచి దానిపైన నీరు పోస్తూ వర్షాలు పడాలని కోరుకున్నారు . కప్పలను వర్షానికి సంకేతంగా భావిస్తారు మరియు కప్పల అరుపులు వినిపిస్తే వర్షాలు



వస్తాయని ప్రజల్లో నమ్మకం ఉంది .కావున ఈ కార్యక్రమంలో నిర్వహించినారు.తదనంతరం రాయికల్లోని చెన్నకేశవనాథ ఆలయము, శివాలయము, గంగమ్మ గుడి, హనుమాన్ గుడి,భీమన్న గుడి లో ఉన్న శివలింగాలకు జలాభిషేకం చేసినారు మరియు వర్షాలు పడాలని ప్రత్యేకమైనటువంటి పూజా కార్యక్రమాలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి జిల్లాల పెద్ద మల్లారెడ్డి, కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి,జిల్లాల రాజారెడ్డి,జిల్లాల గంగారెడ్డి, దమ్మ గంగారెడ్డి సంఘ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ భక్తురాలికి అప్పగింత



**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయానికి దర్శనార్థం వచ్చిన భక్తురాలు తన సెల్ ఫోన్ పోగొట్టుకోగా సిబ్బంది తిరిగి అప్పగించిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. గోదావరిఖని కి చెందిన నమ్రత ఓంకారేశ్వర్ కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం ఆలయానికి చేరుకున్నారు.శ్రీ స్వామివారి దర్శనాల సమయంలో ఆమె రూ.20 వేల విలువచేసే తన సాంసంగ్ సెల్ ఫోన్ ఎక్కడో మర్చిపోయింది.ఆలయంలో పనిచేసే సిబ్బందిలో భూసాగర్ కు ఫోన్ దొరకగా వెంటనే ఈఓ సంకటాల శ్రీనివాస్ కు అప్పగించారు.ఆలయంలోని మైకుల ద్వారా విషయాన్ని తెలియజేసి భక్తురాలు నమ్రతకు ఈఓ ఫోన్ అందజేశారు. సిబ్బంది భూసాగర్ ను ఈఓ అభినందించారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ వనజ



**ప్రజా పక్షం /ఇబ్రహీంపట్నం :** సోమవారం 13న జరిగే నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రాథమిక ఆ రోగ్య కేంద్రం వైద్యురాలు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని 1 నుంచి 19 ఏళ్ల పిల్లలకు అంగన్వాడీలు, పాఠశాలలు,కళాశాలల్లో ఉచిత ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు డా. వనజ తెలిపారు.నులిపురుగుల నివారణకు ప్రతి అర్హత గల బాలబాలికకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్ర వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## కెజిబివి ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగింపు

### ఎంఇఒ బండారి మధు

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం కేజీబీవీలో సోమవారం నిర్వహించిన ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని మండల విద్యాధికారి బండారి మధు తెలిపారు.ఈ సందర్భంగా 97 మందిలో 6 మంది గైర్హాజరయ్యారని,మెరిట్ సాధించిన విద్యార్థులకు జగిత్యాల,కోరుట్ల, ఇబ్రహీంపట్నం కేజీబీవీల్లో సీట్లు కేటాయించి,ఆరవ తరగతి నుంచే NEET, JEE, CLAT వంటి ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందిస్తామని ఎంఈఓ తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సర్ ప్రోగ్రాం పై భరతమాత కూడలి వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం భాగస్వాములై ఓటు హక్కు పొందాలని శ్రీనివాసరెడ్డి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు లవంగ శివ, 4వ వార్డు సభ్యుడు ముత్యాల గంగారాజం,ఎర్ర రాజు,సంతోష్ రాజేష్,తదితరులున్నారు.

